తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం
09 మే 2026
పేజీలు : 8

### నరకప్రాయంగా అన్నపురెడ్డిపల్లి ప్రయాణం

# కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం

## అధికారుల పర్యవేక్షణ శూన్యం!



- దుమ్ము రేపుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు
- నిబంధనలు గాలికి
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- అధికారుల మౌనం వెనుక మతలబేంటి?

**అన్నపురెడ్డిపల్లి మే 8 (జనంసాక్షి)**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ మరియు రహదారి విస్తరణ పనులు 'అభివృద్ధి' అనే మాటకు అర్థాన్నే మార్చేస్తున్నాయి. పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా, కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఈ మార్గం ఇప్పుడు 'మృత్యుపాశం' లా మారింది. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం, అధికారుల పర్యవేక్షణ లోపం తోడై సామాన్యుడి ప్రయాణం నరకప్రాయమవుతోంది.

**నిబంధనలు బేఖాతరు.. కంటిచూపు కరువు !**
సాధారణంగా రహదారి పనులు జరుగుతున్నప్పుడు ధూళి లేవకుండా నిరంతరం నీటిని చల్లడం కానీ అన్నపురెడ్డిపల్లిలో ఆ ఊసే లేదు.

**మంచు ముసుగులా ధూళి:**
భారీ వాహనాలు వెళ్తున్నప్పుడు రోడ్డుపై లేస్తున్న దుమ్ము, మంచు ముసుగులా రహదారిని కప్పేస్తోంది. ఎదురుగా వస్తున్న లారీలు, బస్సులు కూడా కనిపించని స్థితిలో ద్విచక్ర వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు.

**గోతులమయం:**
రోడ్డును ఇరువైపులా తవ్వి మొరం పోసి వదిలేయడంతో, వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. గత వారం రోజుల్లోనే ఇక్కడ ఐదారు చిన్నపాటి ప్రమాదాలు జరగడం గమనార్హం.

**అతలాకుతలమవుతున్న వ్యాపారాలు**
రోడ్డు పక్కన ఉన్న హోటళ్లు, కిరాణా దుకాణాల పరిస్థితి దయనీయంగా ఉంది. అంగళ్లలో సామాగ్రి అంతా దుమ్ముతో నిండిపోతుండటంతో వినియోగదారులు రావడానికి జంకుతున్నారు. మిగతా 2లో

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### అడిషనల్ కలెక్టర్ బి.హరి సింగ్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఈ నెల 13 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బి.హరి సింగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.
శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ చాంబర్‌లో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలపై విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మే 13 నుంచి మే 21 వరకు థియరీ పరీక్షలు జరుగుతాయని, మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, రెండోసంవత్సరంవిద్యార్థులకు మధ్యాహ్నం 2.30 నుండి 5:30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, వెలుతురు, ఫస్ట్ ఎయిడ్ ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా సిసి కెమెరాల నిఘా, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాసేలా వాతావరణం కల్పించాలని, ఇన్విజిలేటర్లు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ బి.సులోచన రాణి, బాను నాయక్, ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం వద్ద నిఘా కెమెరాల ఏర్పాటు



**హాలియా, మే 8 జనంసాక్షి:**
అనుముల మండలం వెంకటాపురం స్టేజి సమీపంలోని జాతీయ రహదారిపై నిఘా కెమెరాల ఏర్పాటు కోసం మరుపాక గ్రామానికి చెందిన మేరెడ్డి వెంకట్‌రెడ్డి ముందుకు వచ్చినట్లు ఎస్సై బి. సాయి ప్రశాంత్ తెలిపారు. వెంకటాపురం స్టేజి, శ్రీనాధాపురం గ్రామ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి ఆరు నిఘా కెమెరాలను విరాళంగా అందించారు.గ్రామ భద్రత, దొంగతనాల నివారణ, ప్రజల్లో అప్రమత్తత పెంపు లక్ష్యంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు ఎస్సై యు. సురేష్ పాల్గొని ప్రజలకు భద్రతా సూచనలు అందించారు.

## కారు ఢీ కొని 14 గొర్రెలు మృతి




**వలిగొండ, మే 8 (జనంసాక్షి)**
కారు ఢీకొని 14 గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని లోతుకుంట గ్రామంలో చోటుచేసుకుంది. ప్రయాణికులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం లోతుకుంటాకు చెందిన తోటకూర సత్తయ్యకు చెందిన గొర్రెలను మేత మేపుకొని ఇంటికి తిరిగి వస్తుండగా వెనక నుండి అతి వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో 10 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్రెల విలువ సుమారుగా 2 లక్షా ఉంటుందని తెలిపారు.



## గ్రామాల సంస్కృతి,సంప్రదాయం సమాజంలో ఐక్యతను పెంచుతుంది

### ఎమ్మెల్యే కుంభం అనిల్



**వలిగొండ, మే 8 (జనంసాక్షి)**
మండలంలోని మల్లేపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ శీతలా పరమేశ్వరి (బొడ్రాయి), కట్టమైసమ్మ, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల పునఃప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి దేవతామూర్తుల పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి ఎమ్మెల్యే దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు,ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు.గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ గా హరిసింగ్ బాధ్యతల స్వీకరణ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా నూతన రెవెన్యూ అదనపు కలెక్టర్ గా బి.హరిసింగ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్‌ను కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.నూతన అదనపు కలెక్టర్ కు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ కు జిల్లా రెవెన్యూ అధికారులు,సిబ్బంది అభినందనలు తెలిపారు.



# హుజుర్ నగర్ మున్సిపాలిటీనీ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపడమే తమ లక్ష్యం

## మూడో వార్డ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్



**హుజుర్ నగర్, (జనంసాక్షి):** హుజూర్ నగర్ మున్సిపాలిటీనీ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపడమే తమ పాలకవర్గ లక్ష్యమని మూడవ వార్డ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ అన్నారు. మూడవ వార్డులో మంచినీటి బావి కి రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభించిన సందర్భంగా మూడో వార్డ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్ర శేఖర్ శుక్రవారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్ నగర్ లో దాదాపు మూడు, నాలుగు వార్డులకు నీటి పంపిణీ చేసే బావికి సంబంధించిన రిటర్నింగ్ వాల్ పనులను ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి ల సహకారంతో హుజూర్ నగర్ అభివృద్ధి దిశగా ముందుకు సాగనున్నది అని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో బావి ప్రహరీ గోడ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగింది అని, వర్క్ కు సంబంధించిన సంబంధిత కాంట్రాక్టర్ తో పనుల విషయంలో ఎక్కడా కూడా నాణ్యత లోపించకుండా పనులు చేయాలని, వార్డ్ లో వేసవి కాలం లో నీటి ఏద్దడి ఏర్పడకుండా భగీరథ వాటర్ పైప్ లైన్ తో పాటు, మున్సిపల్ నల్లాలను రిపేర్ చెపించడం జరుగుతుంది అని, పట్టణంలో ఎక్కడ కూడా ప్రజలు నీటి ఇబ్బందులు ఎదురు అవ్వకుండా అన్ని వార్డ్ ల కౌన్సిలర్స్ ను, అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న చైర్మన్, ఫ్లోర్ లీడర్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# డ్రైనేజీ సమస్యకు మోక్షం

## మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్



హుజూర్ నగర్, (జనంసాక్షి): పట్టణంలోని 16 వార్డులో ఎట్టకేలకు డ్రైనేజీ సమస్యకు మోక్షం లభించిందని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, అవార్డు కౌన్సిలర్ చిట్టి పోతుల భద్రమ్మ అన్నారు. గత 15 సంవత్సరముల నుండి ఇబ్బంది పడుతున్నటువంటి డ్రైనేజీ సమస్య చిన్న వెంకటేశ్వర రైస్ మిల్ సమీపంలో ఉన్నటువంటి డ్రైనేజీ చిన్న వానకి కూడా నిండిపోయి రోడ్డుమీదికి ప్రవహిస్తూ కవర్లు, బాటిళ్లు, చెత్తాచెదారంతో, బురదతో నిండిపోయే రహదారి వెంట ఉన్న నివాస గృహల వారే కాక ప్రతిరోజు వందలాది రైతులు, మిల్లుకు వచ్చి వ్యాపారస్తులు, మహాప్రస్థానానికి వచ్చి పోయే వారితో ఎంతో రద్దీ గా ఉంటూ అందరూ ఎంతో ఇబ్బందికి గురి అవుతూ ఉండేవారు. అటువంటి సమస్య పై 16వ వార్డు కౌన్సిలర్ చిట్టి పోతుల భద్రమ్మ దృష్టి పెట్టి, (చిట్టిపోతుల రమేష్ అడ్వకేట్) మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడంతో, చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సమస్య తీవ్రతను గుర్తించి సుమారు నాలుగు లక్షల రూపాయలు కేటాయించి డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ లీడర్ కోతి సంపత్ రెడ్డి, 16 అవార్డు కౌన్సిలర్ చిట్టిపోతుల భద్రమ్మ( చిట్టి పోతుల రమేష్ )మిగతా కౌన్సిలర్లు పులిచింతల వెంకటరెడ్డి, సుజాతచంటి, కవితబాబురావు, 16 వ వార్డు నాయకులు రామిశెట్టి రాము, ఆకుల రాము, తూముల శ్రీను, పారేపల్లి నరసింహారావు , రామిశెట్టి ఉపేందర్ చిన్నం శ్రీనివాస్ ,రామిశెట్టి మురళి , పోటు సతీష్ ,కుమ్మరి కుంట్ల కార్తీక్ ,రామిశెట్టి వెంకటేశ్వర్లు, పోటు ఉపేందర్ ,రామిశెట్టి శ్రీనివాస్ ,రాయినితల గోపి, పోనుగుపాటి మాధవరావు , బంటు శ్రీనివాస్ ,చిన్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవే మానవత్వానికి అసలైన మార్గం

✧అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవం ఘనంగా నిర్వహణ
✧ రెడ్ క్రాస్ సేవలు సమాజానికి ఆదర్శం
✧ అడిషనల్ కలెక్టర్ వెంకా రెడ్డి



**భువనగిరి, మే 8 (జనంసాక్షి)** అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని శుక్రవారం భువనగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు హెన్రీ డ్యునాంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకంతో పాటు రెడ్ క్రాస్ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వెంకా రెడ్డి మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సంస్థ మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. 1863లో హెన్రీ డ్యునాంట్ స్థాపించిన ఈ సంస్థ యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు, అంటువ్యాధుల సమయంలో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా బాధితులకు సేవలందిస్తోందని తెలిపారు.'మానవత్వం, నిష్పాక్షికత, తటస్థత, స్వాతంత్ర్యం, స్వచ్ఛంద సేవ, ఐక్యత, సార్వత్రికత' అనే ఏడు ప్రాథమిక సూత్రాలతో రెడ్ క్రాస్ వాలంటీర్లు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. కోవిడ్ మహమ్మారి సమయంలోనూ, వరదల వంటి విపత్తుల సమయంలోనూ రెడ్ క్రాస్ వాలంటీర్లు ముందుండి సేవలు అందించారని గుర్తుచేశారు.రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, ప్రథమ చికిత్స శిక్షణ కార్యక్రమాలు, సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాల ద్వారా సమాజానికి రెడ్ క్రాస్ విశేష సేవలు అందిస్తోందని తెలిపారు. యువత రెడ్ క్రాస్ స్ఫూర్తిని అలవర్చుకొని స్వచ్ఛంద సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ "సేవే మార్గం" అనే భావనతో ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని సూచించారు.రెడ్ క్రాస్ జిల్లా కమిటీ చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, డివిజన్ కమిటీ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని, సేవా దృక్పథం కలిగిన వారు పెద్ద సంఖ్యలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. జిల్లా కేంద్రంలో బ్లడ్ బ్యాంక్ మరియు రెడ్ క్రాస్ కార్యాలయ భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో త్వరలో స్థలం మంజూరు చేసుకునే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఈ ఏడాది అంతర్జాతీయ రెడ్ క్రాస్ దినోత్సవ థీమ్ "కీపింగ్ హ్యూమానిటీ లైవ్" అని పేర్కొంటూ, మానవత్వ విలువలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, జిల్లా కమిటీ డైరెక్టర్లు శేక్ హమీద్ పాషా, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జంపాల అంజయ్య, రాంబాయి, కార్యదర్శి క్రిస్టోఫర్, డివిజన్ కమిటీ డైరెక్టర్ ఐలేని రామ్ రెడ్డి, లావణ్య, రెడ్ క్రాస్ సభ్యులు కరిపె నర్సింగ్ రావు, బండారు శ్రీనివాస్, బిజ్జాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నరకప్రాయంగా అన్నపురెడ్డిపల్లి ప్రయాణం కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం



"రోజుకు పది సార్లు తుడిచినా దుమ్ము వదలడం లేదు, తినుబండారాలన్నీ పాడవుతున్నాయి" అని స్థానిక వ్యాపారులు వాపోతున్నారు.

**ఆరోగ్య అత్యవసర స్థితి!**

నిరంతరం ఈ విషపూరితమైన ధూళిని పీల్చడం వల్ల స్థానికుల్లో శ్వాసకోస సమస్యలు మొదలయ్యాయి.

పిల్లలు, వృద్ధులకు ఆస్తమా, అలర్జీలతో బాధపడుతున్న వారు ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్నారు. గాలిలోని ధూళి కణాలు చర్మంపై చేరి అలర్జీలు కలిగిస్తున్నాయని బాధితులు పేర్కొంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేయడం వెనుక ఆంతర్యమేమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఈ రోడ్డు మీద వెళ్లాలంటేనే భయమేస్తోంది. ముక్కుకు గుడ్డ కట్టుకున్నా దుమ్ము లోపలికి వెళ్తోంది. కళ్లలో ఇసుక పడి బైక్ కంట్రోల్ అవ్వడం లేదు. తక్షణమే నీటి లారీలను ఏర్పాటు చేసి, రోజుకు కనీసం 4-5 సార్లు నీళ్లు చల్లాలి.ప్రమాదకరంగా ఉన్న చోట హెచ్చరిక బోర్డులు, రేడియం సూచికలు ఏర్పాటు చేయాలి.పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి సామాన్యుడి ఇబ్బందులు తొలగించాలి ప్రజలు కోరుతున్నారు.

# బదిలీపై వెళ్తున్న సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కు ఘనసత్కారం

## ○ఎల్ఐసి కీర్తిని పెంపొందించడంలో కృషిచేసిన రాము చౌహన్

## ○ రాము చౌహన్ సేవలు కొనియాడిన పలువురు ప్రముఖులు



**దేవరకొండ, మే 08 (జనంసాక్షి )** బదిలీపై వెళుతున్న భారతీయ జీవిత బీమా సంస్థ దేవరకొండ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ ని శుక్రవారం అభినందన,వీడ్కోలు సభలో పాలసీదారులు ఖాతాదారులు, మేధావులు, రాజకీయ నాయకులు,ఎల్ ఐ సి సిబ్బంది ఘనంగా సన్మానించారు. 2024 మే లో దేవరకొండ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన రాము చౌహన్ గత 37 సంవత్స రాలుగా పాలసీదారులకు విశిష్టమైన సేవలు అందిస్తూ స్టెనోగ్రాఫర్ నుండి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గా ఏదిగి,అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా మలక్పేట బ్రాంచ్ హైదరాబాద్ 9 కు బదిలీపై వెళ్తున్న సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ మాట్లాడుతూ ఉద్యోగస్తులకు బదిలీలు సర్వసాధారణమని, పనిచేసిన చోట గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. తాను ఎక్కడ పని చేసిన తనతో పాటు ఏజెంట్ మిత్రులు , సిబ్బంది కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్లను సైతం తాను ముందుండి నడిపించాలని ఏజెంట్లు కొనియాడారు, కార్యాలయ సిబ్బంది తో కూడా సోదర భావంతో మెలిగి ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించే వారని తెలిపారు. ఉద్యోగం తో పాటు ప్రజల ఆధారణ అభిమానులను చోరగొంటూ,పేద ప్రజల కోసం సేవా సంస్థ ద్వారా చేసిన అనేక కార్యక్రమాలు ఈ ప్రాంత ప్రజలు మర్చిపోలేరని తెలిపారు. ఎల్ఐసి లో విశిష్ట సేవలు అందిస్తు స్టెనోగ్రాఫర్ నుండి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ స్థాయికి ఎదిగిన మీ జీవన ప్రయాణం ఎందరికో స్ఫూర్తి దాయకమని,వివిధ ప్రాంతాలలో మీ నాయకత్వం ఎందరికో ఆదర్శప్రాయని తెలిపారు. మీరు ఇలాగే మీ కొత్త బాధ్యతల్లో గొప్ప విజయాలు ఆనందం కలుగాలని, మరెన్నో గొప్ప మైలురాళ్ళను దాటుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ మీరు,మీ కుటుంబ సభ్యులతో మీ జీవితంలో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యలు- అష్ట ఐశ్వర్యలతో తులతూగుతూ హద్దులు లేని ఆనందాలతో విశేషమైన సమాజసేనలలో కలకాలం గడపాలని, మలక్పేట్ బ్రాంచ్ హైద్రాబాద్ 9 సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గా బదిలీపై వెళు న్న సందర్భంగా ప్రతి ఒక్కరు వారి సేవలను కొనియాడుతూ జ్ఞాపికలను అందించి సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్ , మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, పిఎసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, లియాఫీ నాయకులు గాజుల రాజేష్ బుడిగ వెంకటయ్య ముదిరాజ్ ఎల్లయ్య, రాములు, ఇమ్మడి భద్రయ్య, పనుగంటి మల్లయ్య, చిదేళ్ల వెంకటేశ్వర్లు, ఎల్ఐసి ఏజెంట్లు,సిబ్బంది, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన హనుమాన్ జయంతి వేడుకలు



**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ ఆఫీస్ రోడ్డులో గల భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం కలశ స్థాపనతో హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ధరూరి రామానుజా చార్యులు, ధరూరి శ్రీధరాచార్యులు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకం నిర్వహించారు మొదటి రోజు కలశ స్థాపన, అఖండ దీపారాధన, పుణ్యాహ వాచనం, కంకణ ధారణ కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ ఐదు రోజుల పాటు హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నేడు లక్ష మల్లెల పూజ, 10న లక్ష నాగవల్లి దళార్చన,11న సుందర హోమం,108 కలశములతో అష్టోత్తర శతఘటాభిషేకం, అర్చనలు, వేద పండి తులు ఫణి కుమారా చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలిపారు.ఈ 12న హనుమాన్ జయంతి సందర్భంగా 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామి వారికి నిత్య ఆరాధన, ప్రత్యేక అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించ బడునని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వాహణా ధికారి ఎంపి లక్ష్మణరావు, అర్చకులు ధరూరి పవన్ కుమార్ ఆచార్యులు,ధరూరి శ్రీనాధచార్యులు, శ్రీకాంత్ శర్మ, శ్రీనివాసచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపు సభ

### ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న



**సూర్యాపేట (జనంసాక్షి):** ఈ నెల 12న వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ పిలుపునిచ్చారు.ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపు సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను శుక్రవారం సూర్యాపేటలోని మాజీ ఎంపీ బీవీఎన్ రెడ్డి విగ్రహం వద్ద వారు ఆవిష్కరించి మాట్లాడారు. 2025 మే 12 నుండి 2026 మే 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఓంకార్ అనుసరించి పోరాడిన అనేక అంశాలలో నెలకు ఒక అంశాన్ని ప్రజల ముందు ఉంచుతూ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయుధం చేతపట్టి రజాకార్లకు, దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకులని కొనియాడారు.ఐదు సార్లు శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించి ప్రజా సమస్యల మీద అసెంబ్లీలో గళం వినిపించిన గొప్ప నాయకుడని అన్నారు. దేశంలో కుల, మత, ప్రాంతీయ దోపిడీ, ఆర్థిక అసమానతలు లేని సమాజం రావాలని తపించి నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు కమ్యూనిస్టు నాయకునిగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. కమ్యూనిస్టులు అందరూ ఐక్యం కావాలని, కుల అసమానతలతో వివక్ష ఎదుర్కొంటున్న అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం తపించారని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల సామాజిక శక్తుల ఐక్యత ఓంకార్ పాత్ర అనే అంశం మీద ఈ ముగింపు సభ జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శబరి, వివేక్, వెంకటేశ్వర్లు, వెంకన్న, నరసయ్య, పద్మ, విమల, జ్యోతి, పుష్ప, వికారాబాద్ జిల్లా నాయకులు జి.ప్రభాకర్ రెడ్డి, సిహెచ్.అనంతమ్మ, పట్నం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదాద్రి, కరస్పాండెంట్ మే 8 (జనంసాక్షి):** జి.ఓ. ఎం.ఎస్. నెంబర్ .38 ప్రకారం ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత శాఖల అధికారులకు సూచిం చారు. శుక్రవారం మినీ మీటింగ్ హాల్ లో సాధారణ బదిలీలకు సంబంధించిన సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ. ఎం.ఎస్. నెంబర్ 38 నిబ ధనలను కచ్చితంగా పాటించాలని, ముఖ్యం గా ఒక కార్యాలయం లేదా విభాగంలో 40 శాతం కంటే ఎక్కువ మంది ఉద్యోగులను బదిలీ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఒకే స్థానంలో నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన ఉద్యోగులను కూడా సాధారణ బదిలీల పరిధిలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. బదిలీల ప్రక్రియలో ఎటువంటి వివక్ష లేకుండా సీనియారిటీ, పని చేసిన కాలం, పరిపాలనా అవసరాలను పరిగణనలోకి తీసుకొని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల అభ్యర్థనలు, ఖాళీల వివరాలు, శాఖల అవసరాలను సమన్వయం చేస్తూ నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా జేపీసీ చైర్మన్ మండడి ఉపేందర్ రెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శివారెడ్డిగూడెం ఐకెపి సెంటర్‌ను పరిశీలించిన రాష్ట్ర సివిల్ సప్లై పబ్లిక్ రిలేషన్స్ అధికారి కుమార్



**భూదాన్ పోచంపల్లి, మే 8 (జనంసాక్షి):** ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు అందుతున్న సౌకర్యాలపై స్థితిగతులను పరిశీలించేందుకు రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర సివిల్ సప్లై పబ్లిక్ రిలేషన్స్ అధికారి కుమార్ శుక్రవారం మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలోని మోడల్ ఐకెపి సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు విధానం, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ధాన్యం శుద్ధి ప్రక్రియ, తూకం నిర్వహణ, కొనుగోలు విధానాన్ని పరిశీలించారు. ధాన్యం కేంద్రంలో ఉన్న అధికారులను, రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పారదర్శకంగా సాగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రోజారమణి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, ఏపీఎం తవార్య నాయక్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, సెంటర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి



**యాదాద్రి,కరస్పాండెంట్ మే 8 (జనంసాక్షి)** ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి అన్నారు. శుక్రవారం తన ఛాంబర్ లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 13 నుంచి 21వ తేదీ వరకు ఇంటర్ మొదటి సంవత్సరం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి 5.30గంటల వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రథమ సంవత్సరం లో 3,936 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, ద్వితీయ సంవత్సరంలో 1,691మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతున్నారని అన్నారు. మొత్తం 5,627 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. అందుకు 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపు లో అత్యంత భద్రత తీసుకోవాలన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ అధికారులను కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో, ఎండలు ఎక్కువగా ఉన్నందున పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ , ఫస్ట్ ఎయిడ్ కిట్లను,ాఖీా పాకెట్స్ వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రశ్నాపత్రాల కవరు సీలు తీయటం, జవాబు పత్రాలను కవరులో ఉంచి సీలు వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందని,మొబైల్ ఫోన్లను అనుమతించడం జరగదన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు.ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి సురేష్, జిల్లా ట్రెజరీ ఆఫీసర్ సంపూర్ణ,ఆర్టీసీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, మే 8 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన దుండిగళ్ల పద్మ వెంకటేశ్వర్లు కూతురు ప్రవలిక గ్రీష్మల వివాహం శుక్రవారం మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లిలోని ధన్వి కన్వెన్షన్ హాల్ లో ముత్యాల పందిరిలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆత్మీయుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, నాయిని మాధవ రెడ్డి, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, ఉట్కూరి వేమన్ రెడ్డి, పార్ బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల వెంకటేశ్వర్లు, ఊరే నరేష్, గంధం సురేష్, ఉట్కూరి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుండిగళ్ల అశోక్, ముచ్చర్ల కరుణాకర్, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పత్రికా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మృత్యువుతో జూదం

## ఇందుగులలో కాంట్రాక్టర్ బరితెగింపు

○ట్రాన్స్‌ఫార్మర్ సాక్షిగా విద్యుత్ దోపిడీ.. అధికారుల కళ్ళు గప్పి కాదు కళ్ళ ముందే

○వైర్లు తగిలి ప్రాణాలు పోతే బాధ్యులెవరు? నిమ్మకు నీరెత్తినట్లు విద్యుత్ శాఖ



**మాడుగులపల్లి మే 8 (జనంసాక్షి):**
అతనో కాంట్రాక్టర్ చట్టాలంటే లెక్కలేదు నిబంధనలంటే గౌరవం లేదు తన లాభం కోసం సామాన్యుల ప్రాణాలను పణంగా పెట్టడానికైనా వెనుకాడడు. మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో విద్యుత్ శాఖాధికారుల కళ్ళముందే ఒక భారీ దందా సాగుతోంది. ఏకంగా ఊరి ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కే కన్నం వేసి, నేరుగా తీగలు తగిలించి హై-వోల్టేజ్ యంత్రాలను నడుపుతున్న వైనం స్థానికంగా ప్రకంపనలు సృష్టిస్తోంది

**బహిరంగంగానే విద్యుత్ చౌర్యం పట్టించుకోని పర్యవేక్షకులు!**

సాధారణ పౌరుడు ఒక నెల కరెంటు బిల్లు కట్టకపోతే ఇంటికి వచ్చి కనెక్షన్ కట్ చేసే విద్యుత్ శాఖాధికారులు, ఇంత బహిరంగంగా ట్రాన్స్‌ఫార్మర్ నుండి డైరెక్ట్ వైర్లు వేసి విద్యుత్ దొంగతనం జరుగుతున్నా ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు వేల రూపాయల విద్యుత్ చౌర్యం జరుగుతుంటే, అధికారుల మౌనం వెనుక ఉన్న మతలబు ఏమిటో సామాన్యులకు సైతం ఇట్టే అర్థమవుతోంది కాంట్రాక్టర్ విసిరే నజరానాల మత్తులో అధికారులు జోగుతున్నారా? అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

**ఏ క్షణమైనా పెను ప్రమాదం!**

నిబంధనలకు విరుద్ధంగా, ఎటువంటి భద్రతా ప్రమాణాలు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్ నుండి వేలాడుతున్న ఆ నగ్న విద్యుత్ తీగలు మృత్యు పాశాల్లా కనిపిస్తున్నాయి అటుగా వెళ్లే పశువులు గానీ, పిల్లలు గానీ ఆ తీగలను తాకితే జరిగే ప్రాణ నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు? భారీ మిషన్లు నడపడం వల్ల వోల్టేజ్ హెచ్చుతగ్గులు ఏర్పడి, గ్రామంలోని పేదల ఇళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువులు మాడిపోతున్నాయి అక్రమార్కుడి ఆశకు పేదవాడి సొమ్ము బలైపోవాలా? అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

**అధికారులారా కళ్ళు తెరవండి**

ఈ దారుణంపై ఇప్పటికే సోషల్ మీడియాలో, స్థానికంగా విమర్శలు వస్తున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం పెద్ద చేపలకు ఒక నీతి, చిన్న చేపలకు ఒక నీతా? అని జనం ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఆ అక్రమ కనెక్షన్లను తక్షణమే తొలగించడమే కాకుండా, ప్రభుత్వ ఆస్తిని దుర్వినియోగం చేస్తున్న కాంట్రాక్టర్‌పై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇందుగుల గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో ఈ అక్రమాలకు సహకరిస్తున్న అధికారుల పేర్లతో సహా ఉన్నత స్థాయి విచారణకు కోరుతూ పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.



# మైనర్ దొంగల అరెస్ట్

## ఎస్ఐ సైదులు

**నల్లగొండ ప్రతినిధి,మే 08,(జనం సాక్షి):**
నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు మైనర్ యువకుల గ్యాంగ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి నాలుగు వాహనాలను రికవరీ చేశారు. రాత్రి వేళల్లో ఇళ్ల ముందు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని ఈ యువకులు వరుస దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు.మేము లోకల్ మమ్మల్ని ఎవరు గుర్తుపట్టరు.ఎవరూ అనుమానించరు అనే ధైర్యంతో జల్సాలకు అలవాటు పడి ఈ యువకులు వాహనాలను అపహరిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దొంగతనం చేసిన వాహనాలను గుర్తుపట్టకుండా ఉండేందుకు వాటి రూపురేఖలను మార్చడం, నంబర్ ప్లేట్లు మరియు ఇతర భాగాలను మార్చి వాటిపైనే తిరుగుతూ ఎంజాయ్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.వాహనదారుల ఫిర్యాదుల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో నల్గొండ టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ వై. సైదులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, వారి వద్ద నుంచి మూడు హోండా యాక్టివా స్కూటీలు, ఒక పల్సర్ ఔా 200 బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన వాహనాల విలువ సుమారు రూ.3.5 లక్షలు ఉంటుందని తెలిపారు.ఈ కేసును ఛేదించడంలో కీలకంగా పనిచేసిన కానిస్టేబుళ్లు ఎం.డి. షకిల్, ఎల్. బాలకోటిలను ఉన్నతాధికారులు అభినందించారు.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ వై. సైదులు మాట్లాడుతూ, నేరం చేసినవారు ఎంత తెలివిగా ప్లాన్ చేసినా, పోలీసులు తమ సాంకేతిక నైపుణ్యం మరియు సమాచార వ్యవస్థతో చివరికి నిందితులను గుర్తించి పట్టుకుంటారు. యువత చెడు వ్యసనాలకు, జల్సాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోకుండా చదువు, క్రమశిక్షణ మరియు మంచి అలవాట్లపై దృష్టి పెట్టాలి అని సూచించారు.

## బహిరంగంగా చెత్త వేయడంతో జరిమానా

**హాలియా, మే 8 జనం సాక్షి:**
హాలియా పురపాలక సంఘ పరిధిలో పట్టణ పరిశుభ్రత నిర్వహణలో భాగంగా అన్ని దుకాణదారులకు వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేసి పురపాలక వాహనాలకు అందజేయాలని పలుమార్లు సూచనలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి నోటీసులు ఇవ్వడంతో పాటు పత్రికల ద్వారా కూడా అవగాహన కల్పించారు. అయినప్పటికీ కొంతమంది వర్తకులు నిబంధనలు పాటించకుండా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తుండటంతో చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హాలియాలోని బెంగళూరు అయ్యంగార్ బేకరీపై రూ.1000 జరిమానా విధించారు.పట్టణ పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని పురపాలక అధికారులు కోరారు.



# మెగా పశు వైద్య శిబిరం

**అడ్డగూడూర్/మే 8(జనంసాక్షి):**
ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రోజున పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ తెలంగాణ పశు గణాభివృధి సంస్థ ఆధ్వర్యంలో అడ్డగూడూర్ మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో మెగా పశు వైద్య శిబిరం, పశు గర్భకోశ వ్యాది చికిత్స శిబిరము, మేలు జాతి దూడల ప్రదర్శన శిబిరము వేసవి కాలంలో పశు సంరక్షణపై అవగహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంబాల వీరయ్య, రవీందర్ రావు, వార్డు సభ్యులు గంగరాజు, పశువైద్యాధికారి అనిల్ కుమార్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గోపాలమిత్ర సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మర్రిగూడ మృత్యు చౌరస్తా

○ఇరుకు రోడ్ల ఇబ్బందులతో ప్రజల ప్రాణసంకటం..

○మునుగోడు ఎమ్మెల్యే హామీ నెరవేర్చాలి



**మర్రిగూడ(జనంసాక్షి):**
మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రస్తుతం ఒక సమస్యగా, ప్రమాదాల పొంచి ఉన్న మృత్యుకుహరంగా మారింది.నిత్యం వందల వాహనాల రాక పోకలతో రద్దీగా ఉండే, ఈ జంక్షన్, ప్రణాళి కాబద్ధమైన విస్తరణ లేక, రోజు రోజుకూ కుంచించుకుపోతుండటం స్థానికు లను ఆందోళనకు గురిచేస్తోంది. రోడ్డుకు ఇరు వైపులా వెలిసిన అక్రమ ఆక్రమణలు, ఇష్టా నుసారంగా ఏర్పాటు చేసిన వాణిజ్య ప్రకటనల బోర్డులు, రాజకీయ పార్టీల ఫ్లెక్సీ లు, దిమ్మెలు పాదచారుల నడకను నరకప్రాయం చేస్తున్నాయి. మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధికి చిరునామాగా నిలిచే, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తలచుకుంటేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, మండల వాసులు గట్టిగా విశ్వసిస్తున్నారు. సాయంత్రం వేళల్లో భారీ వాహనాలు, పాఠశాలకు వెళ్లే చిన్న పిల్లలు, వృద్ధులు రోడ్డు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టు కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే ఈ జంక్షన్‌లో అనేక ప్రమాదాలు జరగటం, ప్రజలను ఆందోళనకు గురి చేస్తుంది. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, కోట్లాది రూపాయల నిధులతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, మర్రిగూడ చౌరస్తాను మోడల్ జంక్షన్‌గా తీర్చిదిద్దాలని, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ అధికారులను సమన్వయం చేసి వెంటనే, రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తు న్నారు. అధికారులు కేవలం ప్రతిపాదనల సాకులు చెప్పకుండా, ఎమ్మెల్యే చొరవతో తక్షణమే ఆక్రమణలు తొలగించి, సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. అభివృద్ధిలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న రాజగోపాల్ రెడ్డి, ఈ "మర్రిగూడ ట్రాఫిక్ చిక్కుముడిని" విడదీసి, చౌరస్తాకు మహర్దశ పట్టిస్తారని, మండల ప్రజానీకం ఆశతో వేచి చూస్తోంది..





## మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**చింతపల్లి, మే 08(జనం సాక్షి)**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో మోదీ బహిరంగ సభను విజయవంతం చేయలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి తూటుపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు.. చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ అభివృద్ధికి ప్రధాని ప్రాధాన్యత కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని రవికుమార్ స్పష్టం చేశారు. పరేడ్ గ్రౌండ్స్ వేదికగా మోదీ రాష్ట్ర ప్రజలకు దిశా నిర్దేశం చేయబోతున్నారని తెలిపారు.ఐక్యతను చాటాల్సిన సమయం. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మార్పు తీసుకురావడానికి ఈ సభ ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.భారీ ఏర్పాట్లు సభకు వచ్చే ప్రజలకు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు, భారీ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని వెల్లడించారు.ఈసమావేశంలో బీజేపీ సీనియర్ నేత చేనమోని రాములు,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివర్ల రమేష్ యాదవ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్, కుకుడపు రామకృష్ణ ఎర్ర వెంకటయ్య నల్ల శివకుమార్, వెంకటరమణ సోమరాజు ప్రదీప్, మాసని సైదులు,గజ్జ అభినవ్ కొప్పుల మహేష్, చినమోని అరవింద్ చక్కని అంజయ్య,స్థానిక బీజేపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనకల్లు పిఎసిఎస్ చైర్మన్ గా వంగాల సహదేవరెడ్డి బాధ్యతలు స్వీకరణ



**కనగల్లు, మే 8 (జనంసాక్షి)**

కనగల్లు మండల వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా వంగాల సహదేవరెడ్డి శుక్రవారం కార్యాలయంలో పదవి బాధ్యతలను స్వీకరించారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఆయన డైరెక్టర్లతో కలిసి కార్యాలయ కు చేరుకో గానే సీఈవో రామచంద్ర రెడ్డి మర్యాద పూర్వకంగా ఆహ్వానించా రు. సందర్భంగా సహదేవ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ, పిఎసిఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాలలో సందర్శించి ధాన్యం వెంట వెంటనే ఎగుమతులయ్యే విధంగా చొరవ తీసుకుంటారని తెలిపారు. అర్హత కలిగిన రైతులకు పంట రుణాలు ఇప్పించడమే కాకుండా, బకాయి రుణాలను కూడా వసూలు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవడంతో పాటు పాలకమండలి సభ్యులతో కలిసి కనగల్ సొసైటీని అభివృద్ధి పథంలో ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చిట్టిమల్ల కోటయ్య, బుర్రి ఆశీర్వాదం, ఏటెల్లి శంకర్నాథ్, చె నగొని కాశయ్య, పోచమల్ల వెంకన్న, నెలగంధరశి పెద్దలు, దేవి రెడ్డివెంకట్ రెడ్డి, దుబ్బ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదానికి గురై రెండు గేదలు మృతి



**కనగల్లు, మే 8 (జనంసాక్షి)**

మండలంలోని పర్వతగిరి గ్రామ , లోలెవెల్ బ్రిడ్జి సమీపం లో కాల్వ మార్గం నుంచి ఇతర ప్రాంతాలకు వెళుతున్న 33/ 11 కెవి విద్యుత్ వైర్లు తెగిపోయి కాలువ లో దట్టంగా ఉన్న జమ్మి లో పడి ఉండగా ఆ వైర్లను రెండు పాడిగేదెలు తగలడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారుగా గేదెల విలువ 2 లక్షల రూపాయలు ఉంటుందని బాధితురాలు కదిరే గంగమ్మ బిక్షం తెలిపారు. కళ్ళముందే పాడి గేదెలు షాకుకు లోనై మృతిచెందడంతో బాధితురాలు కన్నీరు మున్నీరు అయ్యింది. విద్యుత్ అధికారులు అప్రమత్తంగా లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానిక ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్కడ నుంచి వెళ్తున్న వైర్లను తొలగించాలని లేదంటే మరమ్మతులు చేపట్టాలని కోరారు.

# తలసేమియా చిన్నారులకు 'ఎర్రని' భరోసా








- 'లైట్ అప్ రెడ్'కు విశేష స్పందన ఎరుపు రంగు విద్యుత్ కాంతుల్లో వెలిగిపోయిన ఖమ్మం
- చిన్నారుల కోసం రక్తదానం చేసిన తుమ్మల యుగంధర్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్

**ఖమ్మం, (జనంసాక్షి) :**

తలసేమియా వ్యాధితో పోరాడుతున్న చిన్నారులకు మేమంతా ఉన్నామంటూ ఖమ్మం నగరం గొంతు కలిపింది. టీఎస్ సీఎస్ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఇచ్చిన పిలుపుతో ఖమ్మం నగరం ఎరుపు రంగు విద్యుత్ కాంతులతో వెలిగిపోయింది. 'లైట్ అప్ రెడ్' కార్యక్రమంలో భాగంగా శుక్ర, శనివారాల్లో రాత్రి వేళల్లో తలసేమియా చిన్నారులకు భరోసాగా నిలిచేందుకు పలు భవనాలు ఎరుపు వెలుగులు విరజిమ్మాయి.

**ఎరుపు రంగు విద్యుత్ కాంతుల్లో భవనాలు**

ఖమ్మంలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం, డాక్టర్ కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, టీఎస్ సీఎస్ బిల్డింగ్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల భవనాలు ఎరుపు రంగు విద్యుత్కాంతులతో తలసేమియా చిన్నారులకు మేము సైతం భరోసాగా నిలుస్తాం అంటూ వెలుగులు విరజిమ్మాయి.

**ఆత్మీయంగా వేడుకలు..**

ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలను తలసేమియా సొసైటీలో డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన ఆటపాట, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకోగా, 'ఖమ్మం టెడ్డి టీం' చిన్నారులతో కలిసి ఆడిపాడి వారిని అలరించారు.

**రక్తదానంతో స్ఫూర్తి**

ప్రపంచ తలసేమియా వేడుకల్లో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో తుమ్మల యుగంధర్, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ స్వయంగా రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. వీరితో పాటు 'యువం ఫౌండేషన్' సభ్యులు సుమారు 50 మంది యువకులు రక్తదానం చేశారు.

**సేవలో 'కూరపాటి' ఆదర్శం: తుమ్మల యుగంధర్**

గత 13 ఏళ్లుగా డాక్టర్ ప్రదీప్ కుమార్ తలసేమియా చిన్నారుల కోసం చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని యుగంధర్ అన్నారు. చిన్నారులకు ఉచిత వైద్యం అందించడంతో పాటు, రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రతి నెలా రక్తాన్ని అందిస్తూ వారికి ఆత్మబంధువుగా నిలిచారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో నేను కూడా ప్రతి ఏడాది రక్తదానం చేస్తానని ప్రకటించారు. ఖమ్మం నుండే మొదటి అడుగు వేసేలా ప్రభుత్వం హెచ్‌బీ ఏ2 పరీక్షలు నిర్వహించే విధంగా కృషి చేస్తానన్నారు. అతిథులు ఖమ్మం ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ రెహనా బేగం, సెక్రటరీ డాక్టర్ కోటేశ్వర రావు, ట్రెజరర్ డాక్టర్ కూరపాటి ప్రీతి మాట్లాడుతూ తలసేమియా బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. డాక్టర్ ప్రదీప్ కుమార్ చేస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీఎస్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సనాఉల్లా, డాక్టర్ సిద్ధార్థ్, వాలంటీర్లు నరేష్, అభిషేక్, మల్లేష్ , నజీర్, మోతిలాల్, సిరాజ్ ,సుచరిత,లక్ష్మి, సుగుణ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.



## జూలూరు పిఎసిఎస్ చైర్మన్‌గా అందెల లింగం యాదవ్ బాధ్యతల స్వీకరణ

**భూదాన్ పోచంపల్లి, మే 8 (జనంసాక్షి):**

రాష్ట్ర న్యాయస్థానం ఆదేశానుసారం శుక్రవారం మండలంలోని జూలూరు పిఎసిఎస్ చైర్మన్‌గా అందెల లింగం యాదవ్ తిరిగి పదవి బాధ్యతలు స్వీకరించారు. జూలూరు సొసైటీ పరిధిలోని పలువురు నాయకులు, రైతులు అందెల లింగం యాదవ్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ అందెల లింగం యాదవ్ మాట్లాడుతూ పోచంపల్లి మండలంలోని రైస్ మిల్లు యజమానులు వద్ద కొనుగోలు విషయంలో రైతులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని విక్రయించుకునేలా మిల్లర్లు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పాముకుంట్ల కిషన్, మర్రిక్కుకు పెంటయ్య, దుర్గం శ్రీశైలం, సీఈఓ రెబ్బాస్ నరసింహ, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ కు అవాంచనియా సంఘటనలు జరగకుండా చూడాలి

**దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి..**



**దమ్మపేట మే 8 (జనంసాక్షి):**

దమ్మపేట మండలంలోని ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పర్వదినాన్ని ఎటువంటి అవంచనియా సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని అశ్వారావుపేట సీఐ నాగరాజు,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.ఈనెల 27 న జరగనున్న బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ పోలీస్ ఉత్తర్వులు ప్రకారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశానుసారం స్థానిక పోలీస్ స్టేషన్ లో హిందూ, క్రైస్తవ,ముస్లిం కుల సంఘ పెద్దలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని కులాలను గౌరవిస్తూ సోదర భావంతో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ముస్లిం సోదరులకు తెలిపారు.పండుగ కోసం స్నేహ బంధాలను దూరం చేసుకోవద్దని అందరూ కలిసిమెలిసి జీవిస్తేనే దేశానికి మంచిదని అన్నారు.పండగ పేరుతో గోవులను బలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గడచిన రెండు సంవత్సరాలలో బక్రీద్ నాడు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఇప్పుడు కూడా అలాగే ముస్లిం సోదరులు సామరస్యంతో పండగను జరుపుకోవాలని ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన పోలీస్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు ఎస్కే షబ్బీర్ అహ్మద్, మహమ్మద్ అబ్దుల్ గౌస్ మండల మైనారిటీ అధ్యక్షులు ఎస్కే దస్తగీర్,సయ్యద్ రహీం,మసీద్ ఇమామ్ ఎండి ఫయాజ్,బిజెపి మండల అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వరరావు,ఉడతనేని విశ్వేశ్వరరావు తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామాలయ ఈవో కు హనుమాన్ జయంతికి ఆహ్వానం



**భద్రాచలం మే 08 (జనంసాక్షి):** భద్రాచలం పట్టణంలోని తాత గుడి సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో హనుమంత్ జయంతి సందర్భం గా శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ కమిటీ వారు శ్రీ భద్రాచల సీతారామ చంద్ర స్వామి వారి ఆలయ ఈవో కే దామోదర్ రావు కి ఆహ్వాన పత్రం అందజేశారు. 12వ తేదీన జరుగు హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం, గురువారం శ్రీ రామభక్త భజన బృందం వారిచే సుందరకాండ పారాయణం, శ్రీరామ భక్త ఆంజనేయ గ్రూపు ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం జరుగుతుందని తెలిపారు. శనివారం 108 సార్లు హనుమాన్ చాలీసా ఆది, సోమ, మంగళ వారాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అదే విధంగా హనుమంత జయంతి పురస్కరించుకుని పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వామివారికి విశేష విస్తృత పూజా కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో దాసాంజనేయ ఆలయ కమిటీ గంటా కృష్ణ, కటుకూరి హరిబాబు, ఎన్ శ్రీనివాస్ (ద్రాక్షారామం శ్రీను) చారుగుళ్ల వెంకట నాగభూషణం లు భద్రాచల రామాలయ ఈవో కే దామోదర్ రావు ను ఆహ్వానించి కార్యక్రమాలకు హాజరుకావాల్సిందిగా కోరారు.

## పంచాయతీ కార్యదర్శి పైన ఆరోపణలు అవాస్తవం

### సర్పంచ్ గంపా సుజాత



**ములకలపల్లి మే 9 జనంసాక్షి :**

మహిళా సర్పంచ్ నైన నన్ను వేధింపులకు గురిచేసి, తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మాదారం సర్పంచ్ గంపా సుజాత అన్నారు. కొద్దిరోజులుగా నా పైన, మా గ్రామ పంచాయతీ కార్యదర్శి పైన వస్తున్న ఆరోపణలు నిజం కాదని ఆమె కొట్టిపారేశారు. చట్ట ప్రకారం పాలకవర్గం అనుమతి తో వారి తో చర్చించిన తర్వాతనే నిర్ణయాలు తీసుకుంటున్నామని, కాని కొందరు వారి స్వార్థప్రయోజనాల కోసం నాపై, మా సిబ్బంది పై నిరోధరమైన ఆరోపణలు చేస్తున్నారని, ఎంపీడీఓ కార్యాలయంలో పిర్యాదులు చేస్తున్నారని ఆమె అన్నారు. చేసే ప్రతి పనిని అందరి సమ్మతితోనే ముందుకు సాగుతున్నామని, అభివృద్ధి చేయాలనే తపన వున్న మమ్మల్ని ఇలా వేదించడం మానసిక క్షోభకు గురి చేయడం సరికాదన్నారు.

## రావికంపాడులో నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**చంద్రుగొండ, మే 8 (జనంసాక్షి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో ఇనుముల సైదులు, జ్యోతి దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకుడు మాలోత్ బొజ్జ్యు నాయక్ హాజరై దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఇనుముల సైదులు, రావికంపాడు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భోగినబోయిన కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకుడు భూక్య సుధాకర్, ఉప సర్పంచ్ కుక్కల ముత్యాలరావు, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావును శాలువాలతో సన్మానించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడు భోగినబోయిన కోటేశ్వరరావు దంపతులకు రాధాకృష్ణుల చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ బన్ని నాగరాజు, 10వ వార్డు సభ్యుడు పిన్ని బోయిన సతీష్, 8వ వార్డు సభ్యుడు బండారి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో వివిధ అంశాలపై సబ్ కలెక్టర్ సమీక్ష

**కల్లూరు మే 08(జనంసాక్షి)**

మండల తాసిల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగ్ రిజిస్ట్రేషన్ స్లాట్లు, భూభారతి ? రెవెన్యూ సదస్సులు, సాదాబైనామా క్రమబద్ధీకరణ పురోగతి, ప్రజల నుండి అందిన ఫిర్యాదు దరఖాస్తులు, మీ సేవా ధృవపత్రాల జారీ, ఎన్నికల క్లెయిమ్స్, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పీపీసీ కేంద్రాల నిర్వహణ తదితర రెవెన్యూ సంబంధిత అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పనిచేసి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సబ్-కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణ, ఎన్నికల సంబంధిత క్లెయిమ్స్ పరిష్కారం, మీ సేవా దరఖాస్తుల వేగవంతమైన పరిష్కారం భూభారతి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.





## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాధురి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మజ్జిగ పంపిణీ

**కల్లూరు మే 08 (జనంసాక్షి)**

రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాధురి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పి ఎస్ ఆర్ యూత్, సోషల్ మీడియా వింగ్ ధరవత్ రవికుమార్ బాటసారులకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. కల్లూరు పట్టణ సెంటర్లోని బస్సు షెల్టర్ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి దంపతులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికిచేరుకోవాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉస్మాన్, కౌన్సిలర్లు దాసరి సుధారాణి, ఉబ్బన రాంబాబు, యాస నాగమణి, కాంగ్రెస్ నాయకులు, కిసర మోహన్ రెడ్డి , భాగం ప్రభాకర్ శీలం కృష్ణారెడ్డి, పరిమి భరత్ , పి ఎస్ ఆర్ యూత్ నాయకులు ధరావత్ రవికుమార్, తదితరులు , పాల్గొన్నారు.

## పురుగుమందు తాగి వ్యక్తి మృతి



**పెనుబల్లి మే 8 (జనంసాక్షి)**

పెనుబల్లి మండలం గంగాదేవి పాడు గ్రామానికి చెందిన అను మోలు రమేష్ 52 శుక్రవారం పురుగు మందు తాగి మృతి చెందాడు. గంగాదేవి పాడు గ్రామంలో తన ఇంటి వద్ద 12 గంటల ప్రాంతంలో మద్యం సేవించిన మత్తులో పురుగుమందు తాగినట్టు తెలుస్తుంది. వైద్య సేవల కోసం కుటుంబ సభ్యులు పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు. మృతదేహానికి పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలలో పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వియం బంజర్ ఎస్ఐ కె వెంకటేష్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## తలసీమియాపై అవగాహన

**కల్లూరు మే, 08 (జనంసాక్షి)**

ప్రపంచ తలసీమియా దినోత్సవం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా కల్లూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నవ్యకాంత్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది తల సేమియా వ్యాధిపై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తలసీమియా వ్యాధి గురించి అవగాహన కలిగి ఉండాలని జన్యుపరంగా వచ్చే ఈ వ్యాధికి పూర్తి చికిత్స అందుబాటులో ఉందన్నారు. తలసీమియా వ్యాధి యొక్క నిర్ధారణ పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని గర్భిణీ స్త్రీలు అందరూ తప్పనిసరిగా తలసీమియా పరీక్షలు చేయించుకోవాలని దీనివలన పుట్టే బిడ్డకు తలసీమియా సంక్రమించే ప్రమాదాన్ని నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ డాక్టర్ అఖిల, ఫార్మసిస్ట్ అనూష, సీనియర్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు గ్రీన్ వారియర్ జే వి ఎస్ చంద్రశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ జనసమితి ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

**బూర్గంపహాడ్ మే 08 (జనంసాక్షి) :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ జనసమితి పార్టీ నాల్గవ ప్లీనరీ పోస్టర్ ను ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాటం దశాబ్దాల పాటు ప్రజలందరి పోరాట ఫలితంగా అమరుల సాక్షిగా ఏర్పడి తెలంగాణలో ప్రభుత్వ ఉద్యమ ఆకాంక్షల సాధనగా నిలిచిందన్నారు. తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో జరిగే పార్టీ నాల్గవ ప్లీనరీకి ప్రతిఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బుడ్డి వీరరాఘవులు, సురకంటి ప్రభాకర్రెడ్డి, సుందర్రావు, నాగమ్మ, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించాలి

### వారం రోజుల్లో పరిష్కారం కాకపోతే ధర్నా - వై విక్రమ్





**ఖమ్మం, (జనంసాక్షి):**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ టేకులపల్లి డబుల్ బెడ్ క్వార్టర్స్ ప్రజలకు గత కొంత కాలంగా మంచి నీటి సరఫరా సరిగా కావడం లేదు అని, వెంటనే వారం రోజుల్లో సమస్య పరిష్కారం చేయకపోతే ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం వద్ద బాధితులతో ధర్నా చేస్తామని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ స్పష్టం చేశారు. శు క్రవారం ఖానాపురం హవేలీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏడవ డివిజన్ స్థానిక సమస్యలపై పార్టీ బృందం పర్యటన చేస్తూ ప్రజా సమస్యలపై సర్వే చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఖమ్మం డివిజన్ సిపిఎం పార్టీ కార్యదర్శి వై విక్రమ్ పాల్గొని మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం క్వార్టర్స్ లో 1200 వందల కుటుంబాలు నివాసం వుంటున్నారు అని వారికి కనీసం త్రాగు నీరు సమస్య పరిష్కారం చేయలేకపోయారు అని విమర్శించారు. రెండు మూడు రోజులకు ఒకసారి అదీ కూడా అర్ధ గంట కూడా నీళ్లు ఇవ్వలేక పోతున్నారు అని తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో కనీసం ప్రజలు తాగడానికి కూడా నీళ్లు లేవని అన్నారు . చాలా రోజుల నుంచి నీళ్ల సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు గాని అట్లాగే కార్పొరేషన్ అధికారులు కూడా పట్టించుకోవట్లేదు అని విమర్శించారు నిత్యవసరంలో భాగంగా నీళ్లు కూడా ముఖ్యం అని అలాంటి సౌకర్యాన్ని అందించడంలో ఖమ్మం కార్పొరేషన్ అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. అక్కడ 1200 కుటుంబాలు వున్నా కనీసం వాళ్లకు మౌలిక వసతులు లేక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు . మరోవైపు మంచినీళ్ల ట్యాంకులు కూడా శుభ్రం లేక వచ్చే నీళ్లు మురికిగా రావడంతో ప్రజలు అనేక జబ్బులతో ఇబ్బంది పడుతున్నారని వెంటనే మంచి నీళ్ల ట్యాంకులు శుభ్రం చేపించి డ్రైనేజీ సమస్య కూడా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ లో జూప్త్రఇ ఆరోగ్య కేంద్రం కూడా మూసి వేశారు అని ఆరోపించారు. తక్షణమే కమిషనర్ ఈ ప్రాంత సమస్యపై దృష్టి సారించాలి అని వై విక్రమ్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు జిల్లా కమిటీ సభ్యులు ఎస్కె మీరా, పిన్నింటి రమ్య, నాయకులు ఎస్కె నాగుల మీరా , బోడపట్ల సుదర్శన్, మాజీ కార్పొరేటర్లు ఎల్లంపల్లి వెంకట్రావు, ఎర్రా గోపి , జె వెంకన్న బాబు, పోతురాజు వెంకట్ , కత్తుల అమరావతి, చిలకల వెంకటేశ్వర్లు, సత్తెనపల్లి శీను తోట నాగరాజు, కుర్రి వెంకటస్వామి, కారుమంచి పవన్, నాయిని మురళి, సీనియర్ నాయకులు ధనియాకుల నాగేశ్వరావు, పెద్ది నాగయ్య వేదగిరి మురళి , గాలి రాంబాబు, ఎస్కె మునీర్, ఎస్.కె నాగుల్ మీరా , గొర్రె ముచ్చు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## చంద్రుగొండలో జనగణన స్వీయ గణన నమోదు పై అవగాహన




**చంద్రుగొండ, మే 08 (జనంసాక్షి)** జనగణన 2026-27 కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన నమోదు ప్రక్రియను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని చంద్రుగొండ తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్ కోరారు. జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం ఆదేశాల మేరకు మండలంలోని అధికారులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు మరియు మండల ప్రజలు తప్పనిసరిగా స్వీయ గణన నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ నెల 10వ తేదీ స్వీయ గణన నమోదు చివరి తేదీ కావడంతో అందరూ సమయానికి నమోదు పూర్తి చేసుకోవాలని తెలిపారు. స్వీయ గణన ద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన జనాభా వివరాలు అందుతాయని పేర్కొన్నారు.స్వీయ గణన నమోదు కోసం కేంద్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి విజయవంతం చేయాలని ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులను కోరారు.

## సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి

### - మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా మందా నాగరాజు



**బూర్గంపహాడ్ మే 08 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని సర్పంచ్ల ఐక్యతతో గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు మందా నాగరాజు అన్నారు. శుక్రవారం సర్పంచ్ల సంఘం ఎన్నికలు నిర్వహించగా బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని పంచాయతీల సర్పంచ్లను సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని...ఏ సమస్య ఉన్నా పరిష్కరించేలా చూస్తానని పేర్కొన్నారు. సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షురాలిగా తాటి వాణి, బానోతు పద్మ, గుమ్మడి కృష్ణవేణి, సర్పా నాగమణి, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పూనం సురేందర్, కోశాధికారిగా కుంజా కొండమ్మలు ఎన్నికయ్యారు. మందా నాగరాజును పలువురు సర్పంచ్లు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గుండి బాబూరావు, బానోతు సరోజ, బొర్రా సుభద్ర, పోతునూరి సూరమ్మ, బొల్లి నిరోషా, బోళ్ల సైదమ్మ, తాటి లక్ష్మి, బానోతు నరసింహా, వర్సా మంగమ్మ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సామెల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

### యూత్ కాంగ్రెస్ నేత మందుల సురేష్



**మోత్కూరు మే 8 (జనంసాక్షి)** ఎమ్మెల్యే మందుల సామెల్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ హెచ్చరించారు. తమ్ముడిగా దగ్గరకు తీసుకొని గౌరవించి మాట్లాడితే సంస్కారం లేకుండా మాట్లాడడం సరికాదన్నారు. బిట్‌కాయిన్, మైక్రో ఫైనాన్స్ పేర్లతో దళితుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసిన వారికి ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి లేదని మండిపడ్డారు. దళిత బంధు అమలులో ఎమ్మెల్యే మందుల సామెల్‌ను బద్నాం చేయడం సరికాదని, బీఆర్ఎస్ కండువా కప్పుకున్నవారికే కాకుండా నిజమైన నిరుపేదలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ హయాంలో కమిషన్లు లేకుండా ఎంతమందికి దళిత బంధు ఇచ్చారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే సామెల్ గురించి కొందరు “వసూలు ముఠా”, “ఊసరవెల్లిలు” మాట్లాడడం సిగ్గుచేటని, అంబేద్కర్ చౌరస్తాలో ప్రజల సమక్షంలో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. 254 మంది లబ్ధిదారుల్లో ఎంతమంది నిజమైన నిరుపేదలున్నారో బయటపెట్టాలని అన్నారు. మోత్కూరు, అడ్డగూడూరు ప్రాంతాల్లో సామాన్య ప్రజలకు దళిత బంధు అందించారా అని ప్రశ్నించారు. ఉస్మానియా యూనివర్సిటీ పేరు చెప్పుకొని ఎమ్మెల్యే గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సంస్కారహీనతకు నిదర్శనమన్నారు. ముషిపట్ల గ్రామంలో మైక్రో ఫైనాన్స్ పేరుతో దళితుల నుంచి డబ్బులు వసూలు చేసి హైదరాబాద్‌కు వెళ్లిపోయిన వారు ఇప్పుడు గ్రామంలో తిరగలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. గ్రామస్తులే అలాంటి వ్యక్తుల మాటలను నవ్వుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించిన సురేష్, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మాట్లాడే నైతిక హక్కు వసూలు ముఠాలకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు గడ్డం లక్ష్మయ్య, కందుకూరి మురళి, చిప్పలపల్లి స్వామి, కందుకూరి నరసింహ, గడ్డం రమేష్, బుశిపాక సత్తయ్య, జంగా సోమరాజు పాల్గొన్నారు.





## 46వ డివిజన్‌లో రోడ్డు సమస్యపై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం

**ఖమ్మం టౌన్ , మే 08 (జనంసాక్షి)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్‌లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు నిర్మించాల్సిన స్థానంలో, ఇప్పటికే ఉపయోగంలో ఉన్న 5వ బ్లాక్ రహదారిని పూర్తిగా తొలగించి కృత్రిమంగా కాలువ నిర్మించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దాదాపు సంవత్సరం కాలంగా రోడ్డు పనులను అడ్డదిడ్డంగా తవ్వి వదిలేయడంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదని స్థానికులు మండిపడు తున్నారు. కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై స్థానిక అధికార పార్టీ నాయకుడు అభివృద్ధి పేరుతో అవినీతికి పాల్పడ్డారని 46వ డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నారు. సరైన ప్రణాళిక లేకుండా చేపట్టిన పనుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే రహదారిని పనికిరాకుండా మార్చి, నెలల తరబడి సమస్యను పెండింగ్‌లో ఉంచడం దారుణమని విమర్శించారు. అంతేకాకుండా సారధి నగర్ ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న వంతెన పనులను కూడా అసంపూర్తిగా వదిలేశారని ఆరోపించారు. వంతెనకు అవసరమైన ప్రక్కగోడ నిర్మాణాన్ని పూర్తి చేయకుండా పనులను నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడు తోందని తెలిపారు.ఈ సమస్యలపై త్వరలోనే ఖమ్మం కలెక్టర్ మరియు కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేసి, పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి )చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఇక్కడ చోటుచేసుకున్న అవినీతి అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని 46వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.“ప్రజల సమస్యలపై ఇకపై ప్రతి అంశంపై పోరాటం కొనసాగిస్తాం. ప్రజలకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదు” అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కనకం భద్రయ్య, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బొల్లేపల్లి విజయ్ ఆదిత్య, గోధుమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**చిలుకూరు,మే 08(జనంసాక్షి):** మండల కేంద్రములో శుక్రవారం ప్రాథమిక పశు వైద్య కేంద్రం నందు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని సర్పంచ్ కొల్లు పుల్లమ్మ, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉచితముగా 63 పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణ, మేలు జాతి దూడల ప్రదర్శన, వేసవి కాలం నందు పశువుల యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. అనంతరం పాల పోటీలు నిర్వహించి ఈ సంవత్సర కాలంలో అధికంగా పాలు పోసిన రైతులు సుజాత, సురేష్ లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ బి శ్రీనివాసరావు, డాక్టర్ పి పెంటయ్య అసిస్టెంట్ డైరెక్టర్ ఏవీహెచ్, చిలుకూరు మండల పశువైద్యాధికారి డాక్టర్ కె వీరారెడ్డి, చిలుకూరు మండల గోపాల మిత్రులు ,సిబ్బంది, జిల్లా మత్స్యశాఖ అధికారి, ఆలూ, మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, మత్స్యశాఖ సైంటిస్ట్, కోదాడ అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్, ఉపసర్పంచ్ నాగయ్య, చిలుకూరు ం.నా ,చిలుకూరు మత్స్య సంఘం సొసైటీ అధ్యక్షులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా ఘనంగా వివాహ సంస్కార వేడుక



**కొండమల్లేపల్లి, మే 8 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రానికి చెందిన దొడ్డి సుధాకర్ నాగలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకను గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులకు పూలమాలలు వేసి దీపాయజ్ఞం చేసి గాయత్రి మంత్రోపదేశం చేశారు. ఈ సందర్భంగా గాయత్రీ పరివార్ నిర్వాహకులు వింజమూరు చంద్రమౌళి మాట్లాడుతూ హిందూ సంప్రదాయ వేడుకలలో దీపాలను వెలిగిస్తామని దేవతామూర్తుల సాక్షిగా పూలు తలపై చల్లుకుంటామని అన్నారు. తల్లిదండ్రులు పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. భార్యాభర్తలు ఇద్దరు ద్వీ శరీరాలు ఒకే ఆత్మగా కలిసి ఉండాలన్నారు. మన నడవడిక నలుగురికి ఆదర్శంగా ఉండాలన్నారు. అంతకు ముందు రోజు బచ్చు వెంకటేశ్వర్లు ధనమ్మ దంపతులకు, గంటగిరి శోభారాణి దంపతులకు వివాహ సంస్కారాన్ని ఘనంగా నిర్వహించారు. గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో జన్మదిన సంస్కారం వివాహ వార్షికోత్సవ సంస్కారం గాయత్రీ యజ్ఞం ఉచితంగా నిర్వహించబడునని ప్రతి హిందూ కుటుంబం ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమానంతరం భక్తులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని సుధాకర్ నాగలక్ష్మి దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి వెంకటేశ్వర్లు, నూతనగంటి జగన్, నేలంటి వెంకటేశ్వర్లు, నీలా లక్ష్మయ్య, బచ్చు వెంకటేశ్వర్లు, చెట్లపల్లి శ్రీనివాస్, బెలిదే రాజు, తెరటిపల్లి శ్రీనివాస్, బండారు సుధాకర్ జయశ్రీ, గాజుల వాణి, ఏరుకొండ రాము, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిన దాన్యం బస్తాలను వెంటనే ఎగుమతి చేయాలి : తాహసిల్దార్ పి శ్రీనివాసరావు

**నూతనకల్ మే8(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యపు కొనుగోలు కేంద్రమును తాసిల్దార్ పి శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ రెండు లారీలకు సరిపడా ధాన్యము కాంట వేసి ఉన్నందున కాంట్రాక్టర్ తో మాట్లాడి వెంటనే లారీలను ఏర్పాటు చేయుటకు ఆదేశించారు లారీలను యధావిధిగా ప్రతిరోజు పంపించాలని మిల్లర్లతో మాట్లాడడం జరిగింది తాలు లేకుండా రైతుల ధాన్యమును శుభ్రపరచుటకు కేంద్రం నిర్వాహకులకు సూచించారు కొనుగోలు జరిగిన వెంటనే మిల్లుల్లో దిగుమతి అయిన తదుపరి ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయుటకు సెంటరు నిర్వాహకులకు సూచించారు అకాల వర్షం పడే సూచనలు ఉన్నందున రైతులందరూ తార్పాలిన్ లను ఎప్పట కప్పుడు కప్పి తమ ధాన్యపు రాశులను భద్రపరచు కోవాలని రైతులకు చెప్పారు లారీలలో ఎగుమతి చేసిన దాన్యము మిల్లులలో దిగుమతి చేసుకునేట్లుగా అక్కడ ఉన్న తహసిల్దారు మరియు సివిల్ సప్లై సిబ్బందితో ఎప్పటికప్పుడు మాట్లాడడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ హసన్ అలీ, జిపిఓ నరసింహారావు, ఐకెపి నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





### ఆర్యవైశ్య వృద్దులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**హాలియా జనం సాక్షి మే 8**
ఆర్యవైశ్య వృద్దులకు హాలియా క్లబ్ ఎప్పుడూ అండగా ఉంటుందని. హాలియా క్లబ్ అధ్యక్షుడు పో ట్లుముత్తు వెంకటేష్ గుప్తా అన్నారు. శుక్రవారం నాడు అనుములకు చెందిన ఆర్యవైశ్య వృద్దులకు దాత బచ్చు వెంకన్న బియ్యము నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఎవరైనా వృద్దులు ఉంటే తమ క్లబ్ దృష్టికి తీసుకువస్తే తమ వంతు ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాగరాజు. మహేష్. గంది మహేష్. రవీందర్. ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల

**రామన్నపేట, మే 8 (జనంసాక్షి):**
మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి తిమ్మాపురం మహేందర్ రెడ్డి తండ్రి తిమ్మాపురం నారాయణరెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలు గురువారం వెల్లంకిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన సతీమణి వేముల పుష్ప ముఖ్య అతిథిగా హాజరై, నారాయణరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి,నంద్యాల బిక్షం రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, గంజి భాస్కర్, ఐటిపాముల పెద్దులు, ఎడ్ల సురేందర్ రెడ్డి, కర్రె రమేష్ తదితరులు ఉన్నారు.





## హౌస్ లిస్టింగ్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా చూడాలి

### ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

**ఆలేరు మే 8 జనంసాక్షి**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీకి సంబంధించి హౌస్ లిస్టింగ్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా మావాడు ఆఫీసర్లు సహకరిస్తారని హౌస్ లిస్టింగ్ మరియు హౌస్ సెన్సెస్ విషయంలో ఎన్ని మారేటర్లకు , సూపర్వైజర్లకు పూర్తి సహకారం అందిస్తామని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనాభా ఘననకు సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి హాజరై మాట్లాడుతూ జనాభా గణన ఎంతో ప్రాముఖ్యమైందని ఎన్ని మారేటర్లను కోరారు. ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మమ్మల్ని సంప్రదించాలని కోరారు, మాస్టర్ ట్రైనర్లు దూదల వెంకటేష్, తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ రాబోయే మూడు రోజులు మాత్రమే సెల్ఫ్ ఎన్యుమరేషన్ కి అవకాశం ఉందని సెల్ఫ్ ఎన్ని మారేషన్ ద్వారా కచ్చితంగా సమాచారం సేకరించబడుతుందని అందువల్ల ప్రజలందరూ సెల్ఫ్ ఏనుమరేషన్ చేసుకోనేలా వార్డు ఆఫీసర్లను తమ తమ వార్డుల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగన్మోహన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 11 నుంచి జనగణన గృహ గుర్తింపు కార్యక్రమం

### మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**హాలియా, మే 8 జనంసాక్షి:**
హాలియా మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన జనగణన గృహ గుర్తింపు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న జనగణన కార్యక్రమానికి సంబంధించిన సామగ్రి భారత జనగణన విభాగం నుంచి అందినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి చేతుల మీదుగా గణన సిబ్బందికి అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మే 11 నుంచి జూన్ 9 వరకు జరిగే జనగణన కార్యక్రమంలో ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు. ఇంటింటికీ వచ్చే గణన సిబ్బందికి సరైన వివరాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో గణన పర్యవేక్షకులు, గణన సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గేదెలను తప్పించబోయి ఆటో బోల్తా

### రైస్ మిల్లు గుమస్తా మృతి

**పెద్దవూర, మే 8 జనంసాక్షి**



రోడ్డుపై అకస్మాత్తుగా అడ్డువచ్చిన పశువులను తప్పించబోయి ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన పెద్దవూర మండల పరిధిలో విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిడమనూరు మండలానికి చెందిన అట్లెం నరేందర్ అంగడిపేట లోని సాయి తేజ రైస్ మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్నారు.ప్రమాదం జరిగిందిలా శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో నరేందర్ తన ఆటోపై నిడమనూరు నుంచి అంగడిపేట వైపు బయలుదేరారు. ఉదయం 8:45 గంటల ప్రాంతంలో పెద్దవూర మండలంలోని తెప్పలమడుగు స్టేజి సమీపానికి చేరుకోగానే, రోడ్డుపైకి ఒక్కసారిగా గేదెలు అడ్డువచ్చాయి. వాటిని ఢీకొట్టకుండా తప్పించే క్రమంలో ఆటోపై నియంత్రణ కోల్పోవడంతో వాహనం రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నరేందర్ తలకు, ఛాతికి తీవ్ర గాయా లయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే ఆయనను నాగార్జునసాగర్‌లోని కమలా నెహ్రూ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం 11 గంటల సమయంలో ఆయన మృతి చెందారు.మృతుడికి భార్య మల్లేశ్వరి, ఒక కుమారుడు ఉన్నారు. తన భర్త మృతిపై మల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దవూర ఎస్సై ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా మేడే సంబరాలు

**మునుగోడుమే 8, (జనం సాక్షి)**
మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే కార్మిక దినోత్సవం వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద సబ్ డివిజన్ లీడర్ పెరుమండ్ల నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి 327 యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి హక్కుల పరిరక్షణకు యూనియన్ పని చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సమ్మిరెడ్డి, డివిజన్ సెక్రెటరీ పాండు, స్వామి రెడ్డి, నాగయ్య, జోష్ణ, నరసింహస్వామి, అనిల్, బిక్షం, మోహన్, వరప్రసాద్ లతోపాటు జిల్లా, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరలో ఇసుక బుకింగ్ అవకాశం

### మండల ప్రజలు సద్వినియోగించుకోవాలి:తహసీల్దార్ పి శ్రీనివాసరావు

**నూతనకల్ మే8(జనంసాక్షి)**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టీజీఎండిసి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు సాధారణ గృహ నిర్మాణాలు మరియు ప్రభుత్వ పనుల కోసం అవసర మైన ఇసుకను నేరుగా లబ్ధిదారులకు అందించేం దుకు ప్రత్యేక విధానం అమల్లోకి తీసుకువచ్చినట్లు తహసీల్దార్ పి శ్రీనివాసరావు తెలిపారు శుక్రవారం వారు మాట్లాడుతూ లబ్ధిదారులు తమ మొబైల్ నంబర్ ద్వారా ఇసుక వాహనం వెబ్‌సైట్‌లో లాగిన్ అయి నిర్ణీత రుసుము చెల్లించి నమోదు చేసు కోవచ్చని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఒక ట్రాక్టర్ ఇసుకకు కేవలం రూ.100 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని సొంత ట్రాక్టర్ ఉన్నవారు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని వారు తెలిపారు నమోదు అనంతరం దరఖాస్తు పంచాయతీ కార్యదర్శి ఆమోదంతో తహసీల్దార్‌కు పంపబడుతుంది తహసీల్దార్ ఆమోదం అనంతరం రసీదు తీసుకుని కేటాయించిన తేదీన లబ్ధిదారులు ఇసుక రవాణా చేసుకోవచ్చని వివరించారు మండలంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో పాటు ఇతర గృహ అవసరాల కోసం ఇసుక అవసరమైనవారు కూడా నమోదు చేసుకోవచ్చని వారు సూచించారు.ఇసుక రీచ్‌లను మాచనపల్లి బీక్కుమల్ల తాళ్ల సింగారం ఎడవల్లి గ్రామాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు రోజుకు ఒక ట్రాక్టర్‌కు రెండు ట్రిప్పులకు మించకుండా మాత్రమే బుకింగ్ చేసుకోవాలని కోరారు సాయంత్రం 6 గంటల తర్వాత నుంచి ఉదయం వరకు ఎలాంటి ఇసుక వాహనాలు సాండ్ రీచ్‌ల వద్ద ఉండరాదని హెచ్చరించారు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాన్ని వినియోగించు కొని అక్రమ ఇసుక రవాణాకు పాల్ప డవద్దని సూచిం చారు. అక్రమంగా ఇసుక రవాణా చేసిన వారిపై వాల్టా చట్టం ప్రకారం వాహనాలను శాశ్వ తంగా సీజ్ చేయడంతో పాటు డ్రైవర్లపై బైండోవర్ చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.



# స్వేరో లీడర్ గురవయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

**చిలుకూరు,మే 08(జనంసాక్షి):**
మండల కేంద్రములోని జె జె రామ్ నగర్ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన స్వేరో సీనియర్ నాయకులు కందుకూరి గురవయ్య కుటుంబాన్ని స్వేరోస్ వ్యవస్థాపకుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. అనంతరం స్వేరోస్ ప్రతిజ్ఞ చేసి గురవయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేరోస్ ఆధ్వర్యంలో "భీమ్ హోం" నిర్మించి ఇస్తామని అన్నారు. ఆటో నడు పుతూ కుటుంబాన్ని పోషించుకుంటూనే, సొంత ఖర్చులతో రాష్ట్రమంతా తిరిగి స్వేరో భావజాలాన్ని ప్రచారం చేస్తూ స్వేరోస్ ఉద్యమానికి పునాది వేస్తూ క్రియాశీలకంగా, నిస్వార్థంగా పని చేసిన వ్యక్తి గురవయ్య అని కొనియాడారు. ఆయన మరణం



తనకు చాలా బాదను కలిగించదని అన్నారు. గురవయ్య ఆశయ సాధనకు మనమంతా కలిసి పని చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. గురవయ్య కుటుంబానికి అండగా ఉంటూ వారి పిల్లల బాధ్యతను కూడ స్వేరోస్ చూసుకుంటుందని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి గురవయ్య జ్ఞాపకంగా



మొక్కను నాటి జేజే నగర్ వాసులతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య స్వేరో , సీనియర్ నాయ కులు చడపంగు రవి, జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ వీరాస్వామి, నాయకులు కందుకూరి ఉపేందర్ ముదిగొండ చిరంజీవి, కందుకూరి శ్రీను, ముదిగొండ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

### ఫెర్టిలిటీ క్యాంపు ప్రారంభించిన గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి

**పి.ఏ.పల్లి /గుడిపల్లి,మే 08(జనంసాక్షి )**
గుడిపల్లి మండలంలో పశువైద్య ఉపకేంద్రం యందు గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైతులతో కలిసి పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని రైతులతో కలిసి ప్రారంభించారు.ప్రజా పాలనలో భాగంగా గ్రామంలోని పశువులకు గర్భాశయ సమస్యలు ఎదుర్కొంటున్న యజమానులు తమ పశు వులను తీసుకువచ్చి ఉచితంగా గర్భకోశ వ్యాధుల చికిత్స పొందవలసిందిగా కోరారు.అదేవిధంగా పశువుల కాపరులు గొర్ల కాపర్లు,సాధ్యమైనంత వరకు పశువులని మేపకానికి ఉదయాన్నే బయలుదేరి ఎండ తీవ్రత దృష్ట్యా మధ్యాహ్నం సమయంలో చెట్ల కిందికి చేరుకోని సేద తీరాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.మహేందర్ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ డా.పిట్టల చంద్రబాబు,శివ,నాగ మల్లీశ్వరి,గ్రామ ఉపసర్పంచ్ అర్వపల్లి శీనయ్య,బండారి నాగరాజు,పోశం రెడ్డి జోగి రెడ్డి,విష్ణుమూర్తి,బండారి కోటయ్య,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మారుపేరు 'రెడ్ క్రాస్'

- ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే నిస్వార్థ సంస్థ..
- సేవయే పరమావధి గా... రక్తదానమే ప్రాణంగా..
- 1863లో పురుడుపోసుకున్న మానవతా విలువల వేదిక..
- యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాల్లో అగ్రగామి సేవలు
- మరపురాని హెన్రీ డ్యూనాంట్ ఆశయాలు..

**చండూరు, మే 8 (జనంసాక్షి)**
కులమతాలకు అతీతంగా, ప్రాంతీయ భేదాలు లేకుండా, కేవలం 'మానవత్వమే' ప్రాతిపదికగా ప్రపంచవ్యాప్తంగా అలుపెరగని సేవలు అందిస్తున్న సంస్థ రెడ్ క్రాస్. నేడు (మే 8న) ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ సంస్థ అందిస్తున్న విశిష్ట సేవలను జనంసాక్షి ప్రత్యేకంగా స్మరిస్తోంది.చరిత్ర పుటల్లో రెడ్ క్రాస్..1863లో స్విట్జర్లాండ్‌కు చెందిన హెన్రీ డ్యూనాంట్ అనే మహానుభావుడి ఆలోచనల నుండి ఈ సంస్థ ఉద్భవించింది. యుద్ధ




భూమిలో గాయపడి, దిక్కుతోచని స్థితిలో ఉన్న సైనికులకు తక్షణ వైద్యం అందాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ ప్రయాణం, నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు అన్ని దేశాలకు విస్తరించింది. ముస్లిం దేశాల్లో దీనిని 'రెడ్ క్రెసెంట్' అని కూడా పిలుస్తారు.రెడ్ క్రాస్ కేవలం వైద్యానికే పరిమితం కాలేదు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఈ సంస్థ చూపే తెగువ అనిర్వచనీయం.భూకంపాలు, వరదలు, సునామీలు వంటి విపత్తులు సంభవించినప్పుడు బాధితులకు ఆహారం, స్వచ్ఛమైన నీరు, సురక్షితమైన వసతి కల్పించడంలో రెడ్ క్రాస్ వాలంటీర్లు ముందుంటారు.యుద్ధ కాలంలో శత్రు దేశాల సైనికులైనా సరే, గాయపడితే వారికి మానవతా దృక్పథంతో చికిత్స అందించి ప్రాణాలు కాపాడడం. ఆపత్కాలంలో రక్తం అందక ఎవరూ చనిపోకూడదనే లక్ష్యంతో నిరంతరం రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ.. కోట్లాది మందికి ప్రాణదానం చేస్తోంది.ప్రమాదం జరిగిన వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లేలోపు అందించే 'ప్రథమ చికిత్స' ఎంత కీలకమో ప్రజలకు వివరించడంలో రెడ్ క్రాస్ కీలక పాత్ర పోషిస్తోంది.పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు కూడా ఈ శిక్షణ ఇస్తూ.. సామాజిక బాధ్యతను నెరవేరుస్తోంది."సేవయే పరమావధి"గా పనిచేసే వేలాది మంది వాలంటీర్ల కృషిని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ అభినందించాలి. రెడ్ క్రాస్ కార్యకలాపాల్లో భాగస్వాములు కావడం ద్వారా మనం కూడా సమాజానికి మనవంతు సాయం అందించవచ్చు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

### మొహమ్మద్ నజీర్ మౌలానా ఖాస్మీ

**కొండమల్లేపల్లి, మే 8 (జనంసాక్షి):**



యువత స్వయం శక్తితో ఎదగాలని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక వ్యాపారాన్ని ప్రారంభించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని ఏడో వార్డు సభ్యులు మొహమ్మద్ నజీర్ మౌలానా ఖాస్మి అన్నారు. శు క్రవారం మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ చికెన్ సెంటర్ ను నూతన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలకు శుభ్రమైన రుచికరమైన పౌష్టికరమైన నాణ్యమైన చికెన్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన ఫుడ్ సెక్యూరిటీ పాలసీని పాటిస్తూ సరళమైన ధరలకే చికెన్ అందించాలని రాయల్ చికెన్ సెంటర్ నిర్వాహకులకు సూచించారు. అనంతరం రాయల్ చికెన్ సెంటర్ నిర్వాహకులు మొహమ్మద్ ముబీన్ కుటుంబ సభ్యులతో కలిసి అతిథులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చందపాషా, జహంగీర్, ముజాహిద్, సమి, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు

**హాలియా జనంసాక్షి మే 8**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అవగాహన కార్యక్రమం అనుముల మండలం, ఇబ్రహీంపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ఆదర్శ రైతులు, వ్యవసాయ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.యూరియా, రసాయనాల సమర్థ వినియోగంవ్యవసాయ శాస్త్రవేత్త నళిని మాట్లాడుతూపంట మార్పిడి, పచ్చి రొట్ట పైర్లు సాగు చేసి పూత దశలోపే కలిపి భూసారాన్ని పెంచు కోవాలని, రసాయనాలను అవసరం మేరకే వాడాలని, యూరియాని అవసరానికే అనువుగా ఉపయోగించి సాగు ఖర్చులు తగ్గించుకోవాలని రైతులకు వివరించారు.మార్కెట్ డిమాండ్, నీటి ఆదావ్యవసాయ శాస్త్రవేత్త శ్రీమతి ఉ.స్వాతి మాట్లాడుతూమార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలనే ఎంచుకుని సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని,నీటిని ఆదా చేసే పద్ధతుల్లో బిందు సేద్యం (డ్రిప్) వంటి ఆధునిక సాంకేతికతలు ఉప యోగించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం, రైతు నమోదువ్యవసాయ సహ సంచాలకులు ఓ.సరిత మాట్లాడుతూ:సేంద్రియ పద్ధతులను ఆచరణలో తీసుకురావాలని,నాణ్యమైన విత్తనాలు మాత్రమే



వాడాలని,కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతు నమోదు కార్యక్రమంలో భూమి కలిగిన ప్రతి రైతు విడిగా నమోదు చేసుకోవాలని, ఇది చేయని వారికి భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు పథకాలు పొందడానికి వీలుండదని స్పష్టం చేశారు. రసాయనాల దుష్ఫలితాలు, భూసార పరీక్షలు మం డల వ్యవసాయ అధికారి శ్రీ ఓ.వెంకన్న మాట్లాడు తూ:విచక్షణా రహితంగా రసాయన మందులు వాడినప్పుడు నేల సారం తగ్గుతుందని, పంట వేసే ముందు భూసార పరీక్షలు చేయించుకోవాలని రైతులను కోరారు. ప్రభుత్వం గుర్తించిన వరి విత్తనాలుఈ కార్యక్రమంలో ప్రభుత్వం గుర్తించిన సన్న రకాలు ఈ వరి విత్తనాలను సాగు చేసిన రైతులు ప్రభుత్వం ప్రకటించిన ?500 బోనస్, అలాగే మద్దతు ధర పొందగలుగుతారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉ ఉద్యాన విస్తరణాధికారులు శ్రీమతి ప్రేమలత, శ్రీ జనార్ధన్ రెడ్డి, ఆదర్శ రైతులు, ఇబ్రహీంపేట గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయ వంతంగా ముగించారు.